# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 28.03.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,67800 | 39 °C | సంపుటి:3 | సంచిక:157

www.vishalabharati.com


## చిత్తు చిత్తుగా ఓడిన సన్‌రైజర్స్

- 5 వికెట్ల తేడాతో లక్నో ఘన విజయం
- పూరన్, మార్ష్ మెరుపులు
- 16.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన లక్నో



విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఉప్పల్ లో సన్ రైజర్స్ కు ఈ సారి నిరాశే మిగిలింది. గురువారం (మార్చి 27) లక్నో సూపర్ జయింట్స్ పై 5 వికెట్ల తేడాతో పరాజయం

..మిగతా 2 లో



## నేను తలుచుకుంటే.. కేటీఆర్ జైలుకే!

- కక్ష సాధింపు రాజకీయాలు చేయం
- అందుకే ఇంకా బయటున్నడు
- అక్రమ కేసులో నన్ను జైల్లో పెట్టిండ్రు
- 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా
- బిడ్డ పెళ్లికి రాకుండా చేద్దామనుకున్నరు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ భావోద్వేగం

VS

## కేసీఆర్ జాతి పిత.. రేవంత్ బూతు పిత

- నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తా..
- సీఎంకు ఫ్రస్టేషన్ తగ్గట్లేదు..
- బీఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలనం
- తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్
- మాటల యుద్ధంతో హీట్ పెంచిన నేతలు
- రుణమాఫీపై కేటీఆర్ సవాల్



చివరి రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లు మాటల యుద్ధం నడుస్తోంది. గత ప్రభుత్వం తనపై కక్ష కట్టి ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 ఫైన్ వేస్తారు. ' డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీనైన నా మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో జైలులో పెట్టి వేధించారు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లాను. నేను కూడా అలా ప్రతీకార రాజకీయాలు చేయదలిస్తే.. ఇప్పటికే కొందరు జైలులో ఉండేవారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం చూపించారు. అనంతరం కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్రస్టేషన్ ఎందుకో అర్థంకావడంలేదు అని ఆయన అన్నారు. ఆయన సీఎం సీటులో కూర్చుంటా అన్నాడు.. కూర్చున్నా కూడా కూల్ కావడం లేదంటూ సెటైర్ వేశారు కేటీఆర్.

..మిగతా 3 లో



## అసెంబ్లీ నిరవధిక వాయిదా

- 11 రోజుల పాటు సాగిన సమావేశాలు
- 12 బిల్లులకు సభ ఆమోదం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 11 రోజుల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశాలు గురువారం రాత్రి వాయిదా పడ్డాయి. సభలో ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలపడంతో పాటు పలు కీలక తీర్మానాలు సైతం చేశారు. ఇవాళ ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉభయసభల్లోనూ ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. మూడు బిల్లులపై చర్చ చేశారు. డిప్యూటీ సీఎం

..మిగతా 2 లో


## ఆరుగురు డెడ్ బాడీలు ఎక్కడ..?

### టన్నెల్‌లోకి మరోసారి క్యాడవర్ డాగ్స్

3 షిఫ్టుల్లో శ్రమిస్తున్న వందలాది కార్మికులు...ఎస్ఎల్బీసీ వద్ద రంగంలోకి శివశంకర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయి ఇప్పటివరకు జాడ దొరకని మరో ఆరుగురి కోసం సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్‌లోకి మరోసారి క్యాడవర్ డాగ్స్ పంపించారు. ఈ మేరకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన కడావర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు సొరంగంలోనికి పంపినట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి చెప్పారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి (IAS) ని ఇటీవలే ని



యమించింది. దీంతో గురువారం ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు



## అంబానీ సంపద రూ.8.6 లక్షల కోట్లు

- ఆసియాలోనే ఆయనే అత్యంత ధనవంతుడు
- హురున్ కుబేరుల జాబితా 2025 విడుదల
- లిస్టులో కొత్తగా 13 మంది బిలియనీర్లు
- బిలియనీర్ల సంఖ్యలో ప్రపంచంలో మూడో స్థానంలో భారత్

3 లో



## రూ.10 లక్షల కోట్లతో రోడ్ల విస్తరణ

- నాలుగు లైన్లుగా 25వేల కి.మీ రోడ్లు
- రోడ్ల ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి
- రూ. 6 లక్షల కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

2 లో



## ఎండలు దంచికొడుతున్నాయ్..

### రాష్ట్రంలో భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు..

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన

..మిగతా 2 లో

## పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం

- దేవాదుల ప్రాజెక్టు పంపులు ప్రారంభం
- గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసింది
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని కీలక ప్రకటన చేశారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును



..మిగతా 2 లో



## ఇకపై ఏడాదికి మూడు సార్లు సీఏ ఫైనల్స్

- ఇప్పటికే మూడుసార్లు ఇంటర్మీడియట్, ఫౌండేషన్ పరీక్షలు
- వెల్లడించిన ఐసీఏఐ

3 లో

# కేసీఆర్ జాతి పిత.. రేవంత్ బూతు పిత

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



చివరి రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లు మాటల యుద్ధం నడుస్తోంది. గత ప్రభుత్వం తనపై కక్ష కట్టి ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం చూపించారు. అనంతరం కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్రస్టేషన్ ఎందుకో అర్థంకావడంలేదు అని ఆయన అన్నారు. ఆయన సీఎం సీటులో కూర్చుంటా అన్నాడు.. కూర్చున్నా కూడా కూల్ కావడం లేదంటూ సెటైర్ వేశారు కేటీఆర్. ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు ఇవ్వదంటూ.. ఎన్నికల కమిషన్ లేఖ రాసింది అప్పటి పీసీసీగా రేవంత్ రెడ్డినే అని ఆయనఅన్నారు. ఇప్పుడు మేము రైతుబంధు అపాం అని నిందలువేస్తున్నామన్నారు.. కావాలంటే.. ఆయన ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన లేఖ కాపీ నాదగ్గర ఉంది ప్రూఫ్ చూడండని ఆయన అన్నారు. ప్రతి సారి రుణమాఫీ అంటారు.. ఏ ఒక్క గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయితే నేను శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటా అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. కొండారెడ్డిపల్లి పోదామా.? లేకుండా.. సిరిసిల్ల పోదామా..? అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

వందరోజుల్లో తులం బంగారం అని ఎవరు చెప్పమన్నారు. ప్రజలు లంకె బిందెల కోసం ఎదురుచూడాలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకు వెళ్లారా.. మేము కూడా జైలుకు వెళ్లాం.. ముఖ్యమంత్రి హుంకరిస్తున్నారు.. నేను అనుకుంటే అక్కడ ఎవరు ఉండరని అంటున్నారు.. మీరుం ఏం అనుకున్నా ఏం కాదు. చెన్నై సమావేశంలో సీఎంను నేను సమర్థిస్తూ మాట్లాడాను.. పరిపాలన అంటే పంచ్ డైలాగ్‌లు కాదు. కక్షసాధింపు లేదంటున్నారు, మా పథకాలను ఎందుకు రద్దు చేశారు అని కేటీఆర్ అన్నారు. ఫార్మాసిటీ వద్దన్నారు, ఫార్మావిలేజ్‌లన్నారు. లగచర్లలో 9నెలలు రైతులు ధర్నా చేస్తే పట్టించుకోలేదన్నారు. అధికారులను రైతులు అడ్డుకుంటే అదిమాకు ఆపాదిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

తరువాయి భాగం



ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లు 2025 శాసనసభలో ప్రవేశపెట్టి, చర్చించి, సభ ఆమోదం తెలిపారు. అనంతరం ఉభయ సభలు నిరవధిక వాయిదా పడ్డాయి. గత నెల ఫిబ్రవరి 24న ప్రారంభమైన సమావేశాలు.. మార్చి 27వ తేదీ వరకూ కొనసాగాయి. మొత్తం 97 గంటల 32 నిమిషాల పాటు శాసన సభ కొనసాగింది. ఈ 11 రోజుల్లో 12 బిల్లులను ప్రవేశ పెట్టి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

# నేను తలుచుకుంటే.. కేటీఆర్ జైలుకే!



విశాలభారతి, హైదరాబాద్

బడ్జెట్ సమావేశాల చివరి రోజు గురువారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తే కేటీఆర్ ఇప్పటికే చంచల్‌గూడ జైలులో ఉండేవారన్నారు. సీఎం మాట్లాడుతూ అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 ఫైన్ వేస్తారు. 'డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీనైన నా మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో జైలులో పెట్టి వేధించారు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లాను. నేను కూడా అలా ప్రతీకార రాజకీయాలు చేయదలిస్తే.. ఇప్పటికే కొందరు జైలులో ఉండేవారు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదు' అని రేవంత్ అన్నారు. అయితే కాళేశ్వరం అవినీతిలో మాత్రం త్వరలో భాధ్యులైన వారికి జైలు తప్పదని హెచ్చరించారు.

**భూములపై నిజనిర్ధారణ కమిషన్ వేద్దామా..?**

ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. 'ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చింది' అని రేవంత్ అన్నారు.

**రూ.26వేల కోట్ల రుణమాఫీ చేశాం..**

బీఆర్ఎస్ మొదటి టర్మ్ ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం'' అని రేవంత్ తెలిపారు.

# పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం

తరువాయి భాగం



నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని ప్రకటన చేశారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉందని అన్నారు. ఇందులో థర్డ్ ఫేజ్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని చెప్పారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన పుణ్యమా? అని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా అందరి సంక్షేమ కోసం పని చేస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్ట్ పనులు మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేయబోతున్నామని.. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు..

# ఆరుగురు డెడ్ బాడీలు ఎక్కడ..?

తరువాయి భాగం



34 రోజులుగా నిరంతరం సహాయక చర్యలో పాల్గొంటున్నాయి. ప్రతిరోజు 3 షిఫ్టులలో 600 మంది సిబ్బంది పాల్గొంటూ సహాయక చర్యలు చేపడుతున్నారు. సహాయక బృందాల మధ్య పూర్తిస్థాయి సమన్వయంతో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నట్లు శివశంకర్ తెలియజేశారు. టన్నెల్ ప్రమాదం జరిగిన రోజు నుంచి నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, సహాయక చర్యల్లో భాగంగా సొరంగంలో ఉన్నటువంటి మట్టిని, టీబీఎం భాగాలను, ఊట నీటిని తొలగిస్తున్నట్లు వెల్లడించారు. టన్నెల్ లోపల వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలలో పాల్గొంటున్న సహాయక సిబ్బందికి కావలసిన ఆహారం, వసతి, ఆరోగ్యం తదితర సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.



# ఎండలు దంచికొడుతున్నాయ్..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గత వారం రోజులపాటు ఉరుములు, వడగళ్ల వానలతో ఉపశమనం లభించిన విషయం తెలిసిందే. అయితే గురువారం నుంచి సూర్యుడు మళ్ళీ తన ప్రతాపాన్ని మొదలు పెట్టాడు. గురువారం పలు జిల్లాల్లో సాధారణం కంటే 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మళ్లీ పెరగుతున్న నేపథ్యంలో తెలంగాణలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న మరో నాలుగు రోజులపాటు ఉష్ణోగ్రతలు 41 డిగ్రీ సెల్సియస్ నుండి 44 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉంటాయని అంచనా వేసింది. ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, ఖమ్మం, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి మరియు వనపర్తి జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఆయా జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 36 డిగ్రీ సెల్సియస్ నుండి 40 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉంటాయని అంచనా వేసింది.

**నీరు ఎక్కువ తాగితే బెటర్..**

వేసవిలో వచ్చే ఆరోగ్య సమస్యల్లో డీహైడ్రేషన్ కూడా ఒకటి. వాతావరణంలోని వేడి కారణంగా చెమట పట్టడం వల్ల శరీరం నుంచి చాలా నీరు, లవణాలు బయటకు వెళ్లిపోతాయి. అందుకే రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. అలాగే, వేసవిలో ఆల్కహాల్, కెఫైన్ తీసుకోవడాన్ని తగ్గించడం వల్ల హైడ్రేటెడ్‌గా ఉండటానికి సహాయపడుతుంది. వేసవిలో చర్మ సమస్యలు ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటాయి. ఎండ కారణంగా ముఖం, చేతులు, కాళ్ళపై బాధాకరమైన దద్దుర్లు ఏర్పడుతాయి. వడదెబ్బ వల్ల ఎరుపు, పొక్కులు, చర్మ సమస్యలు వస్తాయి. దీనిని నివారించడానికి నీరు ఎక్కువ తాగాలని డాక్టర్లు సూచిస్తున్నారు.




# రూ.10 లక్షల కోట్లతో రోడ్ల విస్తరణ

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. "రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం'' అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. మరోవైపు దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు.



# జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- పేదల, ప్రభుత్వ భూములను ఆక్రమించిన రామోజీ యాజమాన్యంపై కేసు పెట్టాలి.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట,విశాలభారతి:**

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లను మరియు 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని అక్రమ అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తమ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి వెళ్ళిన పేదలను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, జిల్లా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రామోజీ ఫిలింసిటీ దగ్గర నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందని అన్నారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించి సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని ఆరోపించారు.స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పింద ని అన్నారు . జిల్లా కలెక్టర్, పోలీస్ యంత్రాంగం, స్థానిక ఎంఎల్ఏ జోక్యం చేసుకుని దీనిని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ, రామోజీ సంస్థకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రామోజీ సంస్థ ఆక్రమించిన 350 ఎకరాల భూమిని కూడా స్వాధీనం చేసుకుని గుడిసెలు వేసే కార్యక్రమానికి పూనుకుంటామని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) హెచ్చరిస్తుందని అన్నారు.

# చిత్తు చిత్తుగా ఓడిన సన్‌రైజర్స్



**తరువాయి భాగం**

పాలయింది. బ్యాటింగ్ లో పర్వాలేదనిపించినా.. బౌలర్లందరూ ఘోరంగా విఫలం కావడంతో ఓటమి తప్పలేదు. మరో వైపు అన్ని విభాగాల్లో సమిష్టిగా రాణించిన లక్నో సూపర్ జయింట్స్ సన్ రైజర్స్ ను చిత్తు చేసి ఈ సీజన్ లో తొలి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది.

పూరన్ ( 26 బంతుల్లో 70: 6 ఫోర్లు, 6 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ కు తోడు మిచెల్ మార్ష్ (52) హాఫ్ సెంచరీతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో లక్నో సూపర్ జయింట్స్ 16.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసి గెలిచింది.

191 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జయింట్స్ కు ఆరంభంలోనే షాక్ తగిలింది. పేలవ ఫామ్ కొనసాగిస్తూ ఒక పరుగుకే వెనుదిరిగాడు. షమీ వేసిన బంతికి కవర్స్ దిశగా షాట్ ఆడాలని చూసిన మార్కరం కమ్మిన్స్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన మిల్లర్ మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కుదురుకోవడానికి సమయం తీసుకోకుండా ఆరంభం నుంచే ఎదురు దాడికి దిగాడు. మరో ఎండ్ లో మిచెల్ మార్ష్ కూడా బ్యాట్ ఝుళిపించడంతో పవర్ ప్లే లో 77 పరుగులు చేసింది. 3,4, 5 ఓవర్లలో వరుసగా 17, 18,17 పరుగులు వచ్చాయి.

పవర్ ప్లే తర్వాత కూడా పూరన్, మార్ష్ తమ బ్యాట్ కు పని చెప్పారు. ముఖ్యంగా పూరన్ సన్ రైజర్స్ బౌలర్లను చితక్కొట్టాడు. ఈ క్రమంలో కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ విండీస్ వీరుడి ధాటికి వార్ వన్ సైడ్ గా మారింది. స్వల్ప వ్యవధిలో పూరన్ మార్ష్, పంత్ (15), బదోనీ (6) లను ఔట్ చేసినా అప్పటికే సన్ రైజర్స్ కు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సన్ రైజర్స్ బౌలర్లలో కమ్మిన్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. షమీ, జంపా, హర్షల్ పటేల్ కు తలో వికెట్ దక్కింది. అంతకముందు సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. హెడ్ (47), నితీష్ కుమార్ రెడ్డి (32) యంగ్ బ్యాటర్ అనికేత్ వర్మ (36) రాణించగా.. మిగితా బ్యాటర్లు విఫలం అయ్యారు. స్టార్ బ్యాటర్ క్లాసెన్ 26 పరుగులతో పర్వాలేదనిపించాడు. చివర్లో యంగ్ బ్యాటర్ అనికేత్ వర్మ 13 బంతుల్లో 5 సిక్సర్లు బాది మెరుపు ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 4 బంతుల్లో 3 సిక్సర్లు కొట్టి 18 పరుగులు చేశాడు.

హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరుగుతోన్న ఈ మ్యాచులో సన్ రైజర్స్ టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగింది. లీగ్ తొలి మ్యాచులో భారీ స్కోర్ చేయడంతో ఈ మ్యాచులో కూడా ఎస్ఆర్‌హెచ్‌పై హై ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకున్నారు ఫ్యాన్స్. ఈ మ్యాచులో 190 పరుగుల భారీ స్కోరే చేసినప్పటికీ.. అభిమానులు అంచనాలను మాత్రం రీచ్ కాలేదు.











# ప్యాకేజ్ 21A పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు ఇవ్వాలి

- మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ,విశాలభారతి:**

ప్యాకేజ్ 21A పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు ఇవ్వాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాని కోరారు.శాసనసభ సమావేశాల్లో భాగంగా గురువారం జీరో అవర్ లో బాల్కొండ నియోజకవర్గం ఇరిగేషన్ శాఖకు పలు సమస్యలను సభలో లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి ఆయన తీసుకువచ్చారు.బాల్కొండ, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్,మెట్ పల్లి నియోజకవర్గాల్లో సుమారు 2,12,000 ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికి 20,21,21A ప్రాజెక్ట్ ప్యాకేజ్ నిర్దేశించారు.గత ప్రభుత్వ హయాంలోనే 4800 కోట్లతో మొదలు పెట్టి 70% పనులు పూర్తి చేసి సుమారు 3300 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. మిగతా పనులు కూడా తొందరగా పూర్తి చేయాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా ప్యాకేజ్ 21A మెట్ పల్లి సేగ్మెంట్ లో బాల్కొండ నియోజవర్గం భీమ్‌గల్,వేల్పూర్,కమ్మర్ పల్లి,మోర్తాడ్ మండలాలకు కలిపి 80వేల ఎకరాలు,నిజామాబాద్ రూరల్ జక్రాన్ పల్లి మండలంలో 28వేల ఎకరాలు,ఆర్మూర్ నియోజకవర్గంలో 6వేల ఎకరాలు, మెట్ పల్లి నియోజకవర్గంలో 12వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు అని అన్నారు.ప్యాకేజ్ 21A మెట్ పల్లి సెగ్మెంట్ లో దాదాపు 80% పనులు పూర్తి అయ్యాయని తెలిపారు.హెడ్ వర్క్స్, పంప్ హౌజ్ లు,మెయిన్ డిస్ట్రిబ్యూటరి లైన్,మెయిన్ లైన్ పూర్తి అయ్యింది.ఒక డిస్ట్రిబ్యూటరి లైన్ వేయాల్సి ఉందన్నారు. ఇది పైప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్.దీనికి నిధుల కొరత లేదు,బ్యాంక్ తో లింక్ అయ్యి ఉందని తెలిపారు.ప్యాకేజ్ 21A మిగతా 20% పనులు పూర్తి చేసినట్లయితే 6 నెలల్లోనే 1,20,000 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు కావున పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు.9274 ఎకరాలకు సాగు నీరు అందించే చిట్టాపూర్, సుర్బిర్యాల్,ఫత్తేపూర్ పనులు వేగవంతం చేయాలి...శ్రీరామ్ సాగర్ నుండి తీసుకోబడిన మరొక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చిట్టాపూర్, సుర్బిర్యాల్, ఫత్తెపూర్ లిఫ్ట్.గత ప్రభుత్వంలో సుమారు 9274 ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి 150 కోట్లతో ఈ ప్రాజెక్ట్ చేపట్టబడిందని అన్నారు.ఇందులో బాల్కొండ నియోజకవర్గంలో చిట్టాపూర్, శ్రీరాంపూర్,బాల్కొండ గ్రామాలకు 60 కోట్లతో 3474 ఎకరాలు, ఆర్మూర్ నియోజకవర్గంలో ఫతేపూర్,సుర్బియాల్ గ్రామాలకు 90 కోట్లతో 5800 ఎకరాలకు ఈ లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందించవచ్చు అని తెలిపారు.ఈ పనులు నెమ్మదిగాసాగుతున్నాయని,వేగవంతం చేసి లిఫ్ట్ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# ఇకపై ఏడాదికి మూడు సార్లు సీఏ ఫైనల్స్

- ఇప్పటికే మూడుసార్లు ఇంటర్మీడియట్, ఫౌండేషన్ పరీక్షలు
- అదే బాటలో సీఏ ఫైనల్స్ పరీక్షలు
- వెల్లడించిన ఐసీఏఐ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈ ఏడాది నుంచి సీఐ ఫైనల్ పరీక్షలు ఏడాదికి మూడు సార్లు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు ఏడాదికి రెండు సార్లు నిర్వహిస్తున్న ఈ పరీక్షలు ఇకపై మూడు సార్లు నిర్వహించబడతాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) గురువారం ప్రకటించింది. ఐసీఏఐ ఇంటర్మీడియట్, ఫౌండేషన్ కోర్సు పరీక్షలను ఏడాదికి మూడు సార్లు నిర్వహించాలని నిరుడే నిర్ణయం తీసుకుంది. తాజాగా సీఏ ఫైనల్ ఎగ్జామ్స్ కూడా మూడు సార్లు జరుగుతాయని పేర్కొంది. ప్రపంచంలోని ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా, విద్యార్థులకు ఎక్కువ అవకాశాలను అందించడానికి ఐసీఏఐ 26వ కౌన్సిల్‌లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలోతెలిపింది. ఇకపై సీఏ ఫైనల్, ఇంటర్మీడియట్, ఫౌండేషన్ పరీక్షలు ప్రతీ ఏడాది మూడు సార్లు రాసే అవకాశం ఉంది. దీని వల్ల విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయని ఐసీఏఐ పేర్కొంది. ఈ పరీక్షలు జనవరి, మే, సెప్టెంబర్ నెలల్లోనిర్వహిస్తామని తెలిపింది. పోస్ట్ క్వాలిఫికేషన్ కోర్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కూడా త్వరలో మార్పు చెందుతుందని చెప్పింది. గతంలో జూన్, డిసెంబర్‌లలో ఏడాదికి రెండు సార్లు నిర్వహించబడుతున్న ఈ కోర్సు అసెస్‌మెంట్ టెస్ట్.. ఇకపై మూడు సార్లు నిర్వహిస్తామని తెలిపింది. ఫిబ్రవరి, జూన్, అక్టోబర్‌లో ఈ పరీక్షలు ఉండబోతున్నాయి.



# కాంగ్రెస్ యు నేత లక్ష్మణ్ మరణం బాధాకరం

- ఏఎంసి చైర్మన్ గిరిధర్ రెడ్డి

**నూతనకల్ విశాల,భారతి:**

నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల ఏకసాయిలు కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుడు కారింగుల లక్ష్మణ్ నిన్న మరణించడం జరిగింది వారి పార్థివదేహానికి పూలమల వేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఉప్పల పాపయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గోరుగంటి రామకిషన్ రావు, లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మడ్డి లింగయ్య గౌడ్ , మాజీ ఎంపిటిసిలు బండపల్లి సాగర్ గౌడ్, పసుల అశోక్ ,మండల కాంగ్రెస్ నాయకులు ఇరుగు కిరణ్, వీరబోయిన గంగయ్య , ఉప్పల గంగయ్య, కొరివి గంగయ్య,కోటిరెడ్డి, అండెం సోమయ్య, సమ్మెటి వెంకటేష్, ఎలమంచి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టి నరేష్ , మడ్డి శ్రవణ్, దయాకర్, మధు, శేఖర్, ఎల్లయ్య,మరికంటి అశోక్, పంతం సాయి, తదితరులు పాల్గొన్నారు

# అంబానీ సంపద రూ.8.6 లక్షల కోట్లు

- ఆసియాలోనే ఆయనే అత్యంత ధనవంతుడు
- హురున్ కుబేరుల జాబితా 2025 విడుదల
- లిస్టులో కొత్తగా 13 మంది బిలియనీర్లు
- బిలియనీర్ల సంఖ్యలో ప్రపంచంలో మూడో స్థానంలో భారత్



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025లో బిలియనీర్ల జాబితాను ప్రకటించింది. 1 ట్రిలియన్ల సంపద కోల్పోయినప్పటికీ ముఖేష్ అంబానీ రూ.8.6 లక్షల కోట్ల సంపదతో ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. గౌతమ్ అదానీ కంటే ముఖేష్ అంబానీ ముందున్నారు. గౌతమ్ అదానీ సంపద 13శాతం పెరిగి రూ.8.4 ట్రిలియన్లకు చేరుకుంది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌కు చెందిన రోష్నీ నాడార్ ఐదో స్థానంలో ఉన్నారు. ప్రపంచంలోని టాప్ 10 ధనవంతుల జాబితాలోకి చేరిన మొదటి భారతీయ మహిళ. భారత దేశ బిలియనీర్ల లిస్టులో కొత్తగా మరో 13 మంది చేరారు. బిలియనీర్ల సంఖ్యలో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది.

ఈ ఏడాది భారత్ లో 13మంది కొత్త బిలియనీర్లు చేరారు. దీంతో బిలియనీర్ల సంఖ్య 284కు చేరింది. భారత దేశ బిలియనీర్ల మొత్తం సంపద రూ. 98 లక్షల కోట్లు. ఇది దేశ జీడీపీలో మూడో వంతు. సౌదీ అరేబియా మొత్తం జీడీపీకంటే ఎక్కువ. ఈ 284 బిలియనీర్లలో 175 మంది సంపద ఈ ఏడాది పెరుగుదలను చూసింది.అయితే 109 మంది వారి సంపద తగ్గింది.

# రాజీవ్ యువ వికాసం గడువు పెంచాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్



**విశాలభారతి,భీమదేవరపల్లి :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నిరుద్యోగ యువతకు "రాజీవ్ యువ వికాసం" స్కీం పరేషాన్ లో ఉంది. యువత దరఖాస్తు చేసుకునేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రలతో పాటు రేషన్ కార్డ్ తప్పనిసరి కావడంతో యువత ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. గడువు తేదీ ఏప్రిల్ 5 కావడంతో రేషన్ కార్డు లేని యువత ఆందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువత కోసం పథకము యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించే పథకంగా ఉండాలని, నిరుద్యోగ యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని భారత కమ్యూనిస్టు పార్టీగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామనీ అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సంబంధిత పత్రాల జారీలో జాప్యం జరుగుతుండడంతో ఈ పథకానికి కొంత గడువు పెంచాలని సిపిఐ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగుల సబ్సిడీ యూనిట్ అందజేత



**బాల్కొండ,విశాలభారతి:**
భీమ్‌గల్ ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ దివ్యంగుల సబ్సిడీ యూనిట్ ని బెజ్జోర గ్రామానికి చెందిన కునే నరేష్ కు అందజేశారు. దివ్యంగుల రాయితీ రుణాలు 202324 ఆర్థిక సంవత్సరంలో కునే నరేష్ కు కిరణం,జనరల్ స్టోర్ యూనిట్ రూ.50వేల సబ్సిడీ మంజూరు కావండంతో ఆ చెక్కును లబ్ధి దారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ స్వర్ణలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, పాల్గొన్నారు.



## కెనాల్ భూసేకరణపై గ్రామ సభల్లో రైతులతో సమావేశం

- హాజరైన ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ చైతన్య, ఆర్డీవో రమేష్ రాథోడ్

**విశాలభారతి,భీమదేవరపల్లి :**
గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్స్ భూసేకరణ కోసం గురువారం ముల్కనూర్, వంగర, గట్ల నర్సింగాపూర్ రైతులతో నీటిపారుదల డిప్యూటీ ఈఈ చైతన్య, మండల తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ గ్రామ సభలు నిర్వహించారు. భూములు కోల్పోయే రైతుల నుండి అభ్యంతరాలు ఉంటే తెలుపాలని కోరారు. గౌరవెల్లి రిజర్వాయర్ నుంచి నీటి పంపిణీ ప్రక్రియకు సంబంధించిన మెయిన్ కెనాల్ నుంచి ఆయా గ్రామాలకు అందించేందుకు వీలుగా కెనాల్స్ నిర్మించేందుకు కావలసిన భూసేకరణ కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో భూ సేకరణ అధికారి రాజ్ కుమార్, ఆర్.ఐలు శ్రీధర్, రాజు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.






# ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శనం

- బీఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి
- ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**పటాన్ చెరు,విశాలభారతి**
రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శనమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గురువారం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రాపురం పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆదర్శ్ రెడ్డి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లను తినిపించి ఉపవాసవ దీక్ష విరమింపచేశారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికలుగా నిలుస్తాయన్నారు. అన్ని మతాల సారాంశం ఒకటేనని చెప్పారు. కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. గంగా జమున తహజీబ్ మన సంస్కృతిలో భాగమని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు జమీల్, కోలన్ బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మల్లెపల్లి సోమిరెడ్డి, పరమేష్, అబ్దుల్ గఫ్ఫార్, అబ్బు అలీ, బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



యేసు క్రీస్తు పరిచారకుడు పగడాల ప్రవీణ్ అకాల మరణము చెందిన కారణముగా "భీమదేవరపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్" వారి సమక్షంలో ముల్కనూరు గ్రామంలో రివైవల్ క్రిస్టియన్ సెంటర్ లో సమకూడి శాంతి కోసం కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. శాంతి కోసం ప్రార్ధనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు టీ. సుదర్శనం, అధ్యక్షులు పి. ప్రభుదాస్, కార్యదర్శి కే. సదానందం, జిజో వర్గీస్, కే . సృజన్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# పొగాకు ఉత్పత్తుల పట్టివేత

- ప్రభుత్వాన్ని నిషేధిత ఉత్పత్తులను ఎవరు విక్రయించిన కేసు నమోదు చేస్తాం
- సిఐ పులి రమేష్

**విశాలభారతి,భీమదేవరపల్లి :**
రూ 19,993 లా విలువైన పొగాకు ఉత్పత్తులను కొత్తకొండలో గురువారం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ స్వాధీనం చేసుకొని వివరాలు వెల్లడించారు. కొత్తకొండ గ్రామంలో సాయంత్రం పెట్రోలింగ్ చేస్తుండగా, కొత్తకొండ పరిసరాలలో నమ్మదగిన సమాచారం మేరకు ఆటోను ఆపి తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తులు ఉన్నట్లు కనుక్కున్నారు. పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం కొత్తకొండ గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ బాబా కొప్పూర్ గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ వద్ద నిషేధిత పొగాకు ఉత్పత్తులు కొనుగోలు చేశాడు. వాటిని కొత్తకొండలో ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుందామని ప్లాన్ చేశాడు. కానీ అంతలోనే సమాచారం అందుకున్న పోలీసులు నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత ఆటోను సీజ్ చేసి, పొగాకు నిషేధిత ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సుమోటో కేసు నమోదు చేసినట్లు సిఐ పులి రమేష్ తెలిపారు.



## పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై భారీ నిరసన ర్యాలీ

**సూర్యాపేట, విశాలభారతి:**
సూర్యాపేట ఖమ్మం రోడ్డు లోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ లో సూర్యాపేట నియోజకవర్గ, పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్, రీచ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పై భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో తెలంగాణా మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు ఇరుగు సంసోను, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నిన్నటి రోజు పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులను హత్య చేసిన దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని,న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల హత్య ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హెయమైన పిరికిపందా చర్య అనీ అన్నారు ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొల్లు జాన్ పాల్,రెవ పంది మార్క్,పట్టణ కోశాధికారి పాస్టర్ స్పర్జన్ రాజు,పాల్వాయి అజయ్, పాస్టర్ సామెల్, 100 మంది పైగా పాస్టర్స్ పాల్గొన్నారు.



# ఉచిత విద్యను అందుకున్న విద్యార్థులు

- వేలాది మందికి విద్యానందించాలి

**ఆమనగల్లు, విశాలభారతి:**
మదరసాలు ఉచిత ఉన్నత విద్యను అందుకున్న విద్యార్థులు ప్రేరణగా తీసుకొని భవిష్యత్తులో వేలాదిమంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించే సమాజానికి ఆదర్శంగా నిలవాలని మదర్సా అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ తెలిపారు.అమనగల్లు పట్టణంలోని మదర్సా దారుల్ ఉలుం అన్వరే ముస్తఫాలో చదివిన విద్యార్థులు దార్మిక ఖురాన్ పఠనం పూర్తి చేయించి హాఫిజ్ ఖురాన్ అయ్యారు.మొట్టమొదటి సారిగా అమనగల్లు మండలం నుండి మదర్సా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీం నేతృత్వంలో ఆరు సంవత్సరాలలో 10 మంది విద్యార్థులను కంఠస్థ ఖురాన్ బోధనను నేర్పి హాఫిజ్ ఎ ఖురాన్ చేయడంతో మదర్సా అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో మదర్సా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి లక్ష మూడు వేల రూపాయలు హదియాను అందజేశారు. అనంతరం సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ ఆమనగల్ పట్టణంలో మదర్సా ను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యార్థులకు విద్యను అందజేస్తున్న మౌలానా అబ్దుల్ కరీంను అభినందించారు.మదర్సాలో ధార్మిక విద్యను అభ్యసిస్తున్న విద్యా ర్దులు హాఫీజ్ ఏ ఖురాన్ పూర్తిచేయడం చాలాసంతోషకరమని ఖురాన్ యొక్క బోధనలను హజరత్ మహమ్మద్ ప్రవక్త యొక్క ఆచరణలనుప్రపంచానికి ఆదర్శప్రాయంగా అందించాలని ఆయన ఆకాంక్షించారు. మహబూబ్, నిజముద్దీన్ బాబా, అప్సర్, , ఫరూక్, రఫీక్ , అల్తాఫ్, షరీఫ్
హనీఫ్, అజీమ్,అక్బర్, ఆఫ్సర్,నాసర్,హఫీజ్, అహ్మద్,అఫ్రోజ్,మొక్తార్,తదితరులు పాల్గొన్నారు..

# హితాన్ని బోధించే పండుగ రంజాన్

- పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి
- ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

**సూర్యాపేట,విశాలభారతి:**
క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం 36 వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు తోఫా పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ గురువారం తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోఫాను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల ఈ నమ్మకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, అబ్బాస్,మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్
- జనరల్ సెక్రెటరీగా నరేష్

**పెద్ద అంబర్ పేట్ ,విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలో మొత్తం ఓటర్లు 91 మంది ఉండగా అందులో 88 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.
ఈ మేరకు కోర్టు ప్రాంగణంలో అడ్వకేట్లు బార్ అసోసియేషన్ కమిటీ హాల్ లో ఓటు హక్కును వినియోచ్చుకుని తమ గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రభాకర్ కి ప్రత్యేకంగా ధన్యవాదలు తెలిపారు. ఈ ఎన్నికలను ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ ఎన్నికలల్లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ గా సతీష్, జనరల్ సెక్రెటరీగా నరేష్, జాయింట్ సెక్రటరీగా అంజయ్య , లైబ్రరీ సెక్రెటరీ గా సైదులు, ట్రెజరర్ గా ఈశ్వర్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా రాజేష్, మహిళా ప్రతినిధిగా సుమలత,ఈసీ మెంబర్లుగా గోపి శంకర్,జయసుధ దేవి, మేఘన, పద్మ, సాయి కృష్ణ, సాంబ శివుడుతో పాటు, శృతి ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను తోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
28.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






## కమ్మగూడలో భూకబ్జాను ప్రభుత్వం అడ్డుకోవాలి

- ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలి
- బాధితులు

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 18వ, 22వ వార్డులోని సర్వే నెంబర్ 240లోని భూమి తమదంటూ కొందరు వ్యక్తులు తమను బెదిరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కమ్మగూడ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఇళ్లు, ప్లాట్ల యజమానులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 240, 241, 242 సర్వే నెంబర్లలో 61 ఎకరాల భూమిలో 30 ఏళ్ల క్రితమే 18 వెంచర్లు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి అనేకమంది ఆయా వెంచర్లలో ప్లాట్ల క్రయ, విక్రయాలు జరుగుతున్నాయన్నారు. శివాజీనగర్, అన్నపూర్ణ కాలనీ, కల్యాణవెంకటేశ్వరస్వామి కాలనీ వంటి కాలనీల్లో ప్రజలు ఇళ్లు నిర్మించుకొని నివాసముంటున్నారన్నారు. కాగా ఇటీవల కొందరు వ్యక్తులు సర్వే నెంబర్ 240లోని 10.09 ఎకరాల భూమి తమదంటూ వస్తున్నారని తెలిపారు. ఇన్నాళ్లు కేసుల్లో ఉన్న భూమి విషయంలో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు చెబుతూ భయానికి గురిచేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. 10ఎకరాల స్థలం తమదంటూ కొందరు వ్యక్తులు కబ్జాచేసేందుకు యత్నిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని ఆయా ప్లాట్ల యజమానులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ల వేతనాలను వెంటనే విడుదల చేయించాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు శ్రీ సయ్యద్ సాబేర్ అలి, శ్రీనివాస్ రాథోడ్



**పటాన్ చెరు(సంగారెడ్డి), విశాలభారతి:**

స్కావెంజర్ల వేతనాలను విడుదల చేయించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లును కోరారు. గురువారం విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు కలిసి వారు పలు విషయాలపై చర్చించి వాటిని పరిష్కరించాలని కోరారు. అందులో ప్రధానంగా పాఠశాలల పరిశుభ్రత కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా నియామకం చేపట్టిన స్కావెంజర్ల వేతనాల గురించి ప్రస్తావించగా డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి మరియు ఏప్రిల్ 5 నెలలకు సంబంధించి ఒకేసారి ఏప్రిల్ మొదటి వారంలో కలెక్టర్ గారి ఆదేశాలతో విడుదల చేయనున్నామని విద్యాశాఖ అధికారి తెలియజేశారు. గత సంవత్సరం స్పాట్ వాల్యుయేషన్ సంబంధించిన రెమ్యూనరేషన్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 2025 మార్చిలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ లో అనారోగ్య తదితర కారణాలు, చంటి పిల్ల తల్లులు మొదలగు వారిని డ్యూటీ నుంచి మినహాయించాలని చెప్పారు. ఇదే సందర్భంలో స్పాట్ కావాలని అడిగిన వారిని అవకాశం ఇవ్వాలని కోరారు.స్పెషల్ అసిస్టెంట్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా కేటాయించే అవకాశాలను చూడాలని కోరారు. జిల్లా స్థాయిలో పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లులను క్లియర్ చేయించే విధంగా చూడాలని, ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణకై చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యలో చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ విడుదల చేయుటకు సహకరించాలని అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, బషీద్ అహమ్మద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

- ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని తండాల్లోకి రానివ్వం.
- ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా నాయక్.

**మేడిపల్లి, విశాలభారతి:**

లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని, ఆత్మగౌరవం ఉన్న లాంబడి నాయకులు కాంగ్రెస్ పార్టీ పదవులకు రాజీనామా చెయ్యాలని ఎస్సీ,ఎస్టీ,బిసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా నాయక్ పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకంటే తక్కువ జనాభా ఉన్న ఒక సామాజిక వర్గానికి 5మంది మంత్రులు ఉన్నారని, 10% ఉన్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన లంబాడీలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లంబాడీలకు న్యాయం చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రతి క్యాబినెట్ లో లంబాడీలకు మంత్రి పదవులతో పాటు లంబాడీలకు స్వర్ణ యుగంగా ఉండేదని ఆనాడు గిరిజన గురుకులలు, గిరిజన పారిశ్రామికవేత్తలను తయారు చేయడం,తండాలను గ్రామపంచాయతీలు చేయడం 10% గిరిజన రిజర్వేషన్లు కల్పించడం,ఆత్మగౌరవ భవనాలు,బంజారా హిల్స్ లో బంజారా భవన్,పొడు భూములకు పట్టాలు, సేవాలాల్ మహరాజ్ జయంతి అధికారిక ఉత్సవాలు, ప్రతి జిల్లాలో గిరిజన భవనాలు, విదేశీ ఉన్నత విద్యకు 20 లక్షల సహాయం, లంబాడీ ఉద్యోగులకు కలెక్టర్లు గా ఎస్పి లుగా కార్యదర్శులుగా మంచి స్థాయిలో ఉండేవాని అన్నారు.

## 25 క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం పట్టివేత



దేవరుప్పుల, విశాలభారతి: మండలంలోని సింగరాజుపల్లి గ్రామం వద్ద టిఎస్ 30 టి 8934 అశోక్ లిలాండ్ వాహనంలో 25 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం తరలిస్తున్న గుగులోతు రాజు గ్రామం పుట్టగూడెం అను వ్యక్తిపై కేసు నమోదు చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎవరైనా పిడిఎఫ్ బియ్యాన్ని తరలించిన నిలువ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఊర సుజన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాకేష్, ప్రవీణ్, నరేష్, సదయ్య, పాల్గొన్నారు.





## భారతి నగర్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**

భారతి నగర్ 111 డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పర్యటించారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, పారిశుధ్యం విభాగం అధికారులతో కలిసి ఆయన కాలనీలలో విస్తృతంగా పర్యటించి డివిజన్ లో చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. బొంబాయ్ కాలనీలో జరుగుతున్న రైతు బజార్ నిర్మాణ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. పార్కింగ్ వాల్ కు గ్రిల్స్ ప్రతిపాదనలు పంపాలని కోరారు. పనుల్లో వేగం పెంచాలని, బస్తీ వాసులకు ఉపయోగపడే విధంగా నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కోరారు. ఎల్ఐజి కాలనీ బస్ స్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కోరారు. మాక్స్ సోసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలంలో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి, దుర్గంధభరితమైన వాసన వెదజల్లుతుండటంతో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా గతంలో శుభ్రం చేయించిన ఫలితం లేకుండా పోయిందని కార్పొరేటర్ గ తెలిపారు. చైన్ లింక్ మెష్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. అక్కడే ఉన్న భేల్ అధికారులతో మాట్లాడుతూ గ్రీనరీతో పాటు చైన్ లింక్ మెష్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఈ నరేందర్, ఏఈ దివ్య తేజ, కాలనీ అధ్యక్షులు, సర్కిల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మార్కెట్ దేశంలోనే ఆదర్శంగా ఉండాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి.



**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం అసెంబ్లీలో గల సిఎం ఛాంబర్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కోహెడలో నూతనంగా ఏర్పాటు చేయబోయే వ్యవసాయ మార్కెట్ గురించి చర్చించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత ఉన్నత అధికారులను పిలిచి కోహెడ మార్కెట్ కి సంబంధించిన పరిపాలన అనుమతులు వేగవంతం చేయాలని,త్వరలో నిర్మించబోయే ప్రాజెక్ట్ పైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కోహెడలో ఏర్పాటు చేయబోయే మార్కెట్ దేశంలోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు,సిఎం ఓఎస్డీ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.



### నూతన కమిటీల సభ్యులతో చంద్రిక ప్రసాద్ గౌడ్

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ఎంపిక

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలో అందరికి, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.ఆమె ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మియాపూర్ హైదర్ నగర్ వివేకానంద డివిజన్ కమిటీలను ఎన్నుకున్నారు. అందులో భాగంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ రమాదేవి ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి వైస్ ప్రెసిడెంట్ మీ శాంతా, శేరిలింగంపల్లి జనరల్ సెక్రెటరీ భవాని కృష్ణకుమారి సెక్రటరీ జ్యోతి మియాపూర్ డివిజన్ అధ్యక్షురాలు ప్రజా వివేకానంద అధ్యక్షురాలు నాగమణి హైదర్ నగర్ అధ్యక్షురాలు విమలతో కలిసి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రిక ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తూ, నియోజకవర్గంలో పార్టీని మరింత బరోపేతం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.



## వీరభద్రుని హుండీ ఆదాయం 7 లక్షల 66 వేల 429 రూపాయలు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని కొత్తకొండ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయం నందు గురువారం ఉదయం 10 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి అనిల్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో కిషన్ రావు వారి పర్యవేక్షణలో తెరిచి లెక్కించగా నోట్లు 7,03,011/, కాయిన్స్ 63,418/ మొత్తం 7,66,429/ రూ. వచ్చినవి. ఈ కార్యక్రమంలో పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్ గౌడ్, సదానందం, యాటపోలు శ్రీనివాస్, మాడిశెట్టి కుమారస్వామి, శ్రీ సరస్వతీ సేవా సమితి కొత్తకొండ సభ్యులు, శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి హనుమకొండ సభ్యులు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, సందీప్, శివకుమార్, శరత్చంద్ర, శ్రావణ్ సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అనూష, రాజు, రాజేందర్, భిక్షపతి భక్తులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు తీసుకున్నటువంటి నారాయణ కాలేజీని సీజ్ చేయాలి

- పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు




**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ నారాయణ కాలేజ్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్నందున వెంటనే ఆ కాలేజ్ ను సీజ్ చేయాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డీఈఓ భాను నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవికాలం సెలవులలో నారాయణ కార్పొరేట్ కాలేజీలో తరగతులు నడపడంతో పాటు 202526 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ నారాయణ కాలేజీ పేరుతో బోర్డులు ఏర్పాటు చేసి పట్టణం మరియు గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి అకామిడేషన్ చూపించకుండా బ్రోచర్లలో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల అమాయకత్వాని ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా అడ్వాన్స్ కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. కావున తక్షణమే నారాయణ కాలేజ్ కార్పొరేట్ విద్యాసంస్థను పట్టణంలో,గ్రామాలలో ప్రచారరానికి రాకుండా ఉండాలంటే పర్మిషన్ ఇవ్వవద్దని అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున ఇదే విషయమై విద్యాశాఖ అధికారులు యాజమాన్యం వైఖరి పై స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఉదయ్, మహేష్, నవీన్, వేణు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీ.సీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- సీ.సీ కెమెరాలను ప్రారంభించిన భీమ్‌గల్ ఎస్సై జి.మహేష్

**బాల్కొండ,విశాలభారతి**

గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని భీమ్‌గల్ ఎస్సై జి.మహేష్ అన్నారు. భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామంలో గురువారం 16 సీ.సీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ...సీ.సీ కెమరాల ఏర్పాటు వల్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్ష పడేలా చేయవచ్చు అని అన్నారు.సీసీ కెమెరాలు లేకుంటే నేరాల నియంత్రణ కష్టమవుతుందని, అలాగే విచారణలో తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. అందుకే అన్ని గ్రామాల్లో సీ.సీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
28.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## రాజ నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి



**దేవరుప్పల, విశాలభారతి:** మండలకేంద్రానికి చెందిన నడిదే రాజనర్సింహా రెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలు చల్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మండల నాయకులు ఏల సోమ సుందర్,కృష్ణ మూర్తి,యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.





# సైబర్ నేరగాళ్లు కాజేచేసిన డబ్బు రికవరీ

- ఎస్సై సురేష్ కి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు రమేష్

**నర్సింహులుపేట, విశాలభారతి:** మండల కేంద్రంలో ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వహిస్తున్న గుగులోతు రమేష్ గత రెండు నెలల క్రితం సైబర్ నేరగాళ్ల మయ మాటలకి మోసపోయి 80 వేల రూపాయలు పోగొట్టుకున్నానని గ్రహించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు సేకరించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరస్తులు డబ్బును ఏ ఖాతాలకు మళ్ళించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రిజ్ చేశారు. ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుల గూగుల్ లోటు రమేష్ ఖాతాలో జమ చేశారు. నేటి సమాజంలో సాంకేతికమైన దోపిడీలు ఎక్కువ జరుగుతున్నాయి కావున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుతోపాటు 1930 గల సైబర్ క్రైమ్ నెంబర్ కు బాధితులు చేరవాణి ధర సమాచారం అందించాలని స్థానిక ఎస్సై సురేష్ సూచించారు.

## ఎమ్మెల్యే రామ్ చంద్రు నాయక్ కు
# మంత్రి పదవి కేటాయించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్



**నర్సింహులపేట, విశాలభారతి:** మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ్ చంద్రు నాయక్ నిరంతరం ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే మనిషి డోర్నకల్ గడ్డపై బి ఆర్ ఎస్ మాజీ సీనియర్ నాయకులు రెడ్యా నాయక్ పై అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఆషామాషి కాదని అధిష్టానం దీన్ని గుర్తించాలని కోరారు.ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చంద్రు నాయక్ కు మంత్రి పదవి కేటాయిస్తే కార్యకర్తలు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని,కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్తారని అన్నారు.నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధులను టిపిసిసి అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని కోరారు.



# బాలయేసు పాఠశాలకు షోకాజ్ నోటీసులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

**దేవరుప్పల, విశాలభారతి:** మండలకేంద్రంలోని బాలాయేసు ఇంగ్లిష్ మీడియం స్కూల్ అక్రమ ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యా హక్కు చట్టంకి విరుద్ధంగా నడుపుతున్నారని,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ అధికారులకు,జిల్లా కలక్టర్ కి ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా విద్యా శాఖ అధికారులు విచారణ జరిపి విద్యా హక్కు చట్టంకి విరుద్ధంగా నడుప్తున్నరని, బాలయెసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమన్యంకి విద్యా శాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ బాలయేసు అక్రమాలకు అడ్డుకట్ట మారి అధిక ఫీజులు వసూలు చేస్తుందని,అదే విధంగా విద్యా హక్కు చట్టంకి విరుద్ధంగా నడుపుతున్నారని,విద్యార్థులకు వసతులు లేవని,విద్యా శాఖ అధికారులు సరైన విచారణ జరపలేదని,కొన్ని సమస్యలు మాత్రమే తెలిపారని, పిఎఫ్ మరియు ఈఎస్ఐ లేవని,అదే విధంగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేదని,విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని,అదే విధంగా స్కూల్ బిల్డింగ్ సరిగ్గా లేదని,టాయిలెట్ సరిగ్గా లేదని, సరైన టీచర్లు లేరని,కావున అనేక సమస్యలు ఉన్న బాలయేసు స్కూల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో స్కూల్ అనుమతి రద్దు చేసే వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశాగాని సుమా,యకన్న, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళులర్పించిన
# పిఎసి చైర్మన్ నాగం జయసుధ

**నూతనకల్, విశాలభారతి:** లింగంపల్లి గ్రామానికి చెందిన, తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల యకసాయిలు తనయుడు కారింగుల లక్ష్మణ్ అదే గ్రామానికి చెందిన బోల్లేద్దు రిత్విక్ లు ప్రమాదవశాత్తు మరణించడంతో వారి మృతదేహనికి నివాళులు అర్పించికుటుంబ సభ్యులను పరామర్శించిన నూతనకల్ పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పుల పాపయ్య యాదవ్, తోనకనూరి సైదులు గౌడ్, బంటు బద్రీ, దేవరకొండ సాయి,వీరబొాయిన లింగయ్య , గ్రామ శాఖ అద్యక్షులు మడ్డి లింగయ్య యువజన



కాంగ్రెస్ నాయకులు ఉప్పుల సతీష్ యాదవ్, కొరివి గంగయ్య యాదవ్, మదాసు దయాకర్, మట్టి నరేష్,మట్టిపల్లి లింగేష్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీపీఎం నేతలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందే
- కిషన్




**తుర్కయంజాల్, విశాలభారతి:** పేదలకు ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్న సీపీఎం నేతలపై అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్య అని, వెంటనే కేసులను ఎత్తివేయాలని సీపీఎం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ డిమాండ్ చేశారు. పేదల భూములను ఆక్రమించిన రామోజీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇచ్చిన హామీ మేరకు పట్టాలు పొందిన పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లిలో శాంతియుత ఆందోళనకు దిగిన సీపీఎం నేతల అరెస్టను ఖండిస్తూ తుర్కయంజాల్‌లో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ శాంతియుత ఆందోళనకు దిగిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీపై, జిల్లా నాయకులపై, నిరుపేదలపై నిర్బంధకాండను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలని ఇబ్బందులు పెట్టడమే కాకుండా, కబ్జాలకు పాల్పడుతుంటే రామోజీ యాజమాన్యంపై పాలకవర్గాలు నోరుమెదకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు జె.ఆశీర్వాదం, ఎం .సత్యనారాయణ, మాల్యాద్రి, శ్రీనివాసులు, కృష్ణ, శంకరయ్య, మాధవరెడ్డి, యాదయ్య, యాదగిరి, హనుమంత్ రెడ్డి, ధర్మారెడ్డి, రాజు, లింగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## లక్ష్మీనరసింహస్వామిని
# దర్శించుకున్న టిపీసీసీ సభ్యుడు

- డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ నాయక్

**దేవరుప్పల, విశాలభారతి:** మండలం,కడవెండి గ్రామ శివారులో వెలసిన శ్రీ వానకొండ లక్ష్మీనరసింహస్వామివారిని టిపీసీసీ సభ్యుడు డాక్టర్.లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ దేవరుప్పుల మండల గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు దేవరుప్పుల ప్రజానీకంపై ఎల్లప్పుడూ వుంటాయని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడపకు చేరుతాయాని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొద్ది రోజుల్లోనే దాదాపు 22 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని, గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఐక్యమత్యంతో ఉండి రేపు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయకేతనం ఎగిరేయలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రు,గుగులోతు రాజేందర్,భాస్కర్, వీరన్న,యాదన్న,నరసింహ, అబ్దుల్,ధంజు, రవీందర్, సోమన్న,శ్రీను,యాకన్న, నరేందర్,శ్రీను, శ్రీకాంత్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్‌కు ఘనంగా వీడ్కోలు

**తొర్రూరు, విశాలభారతి:** మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు బోధిస్తున్న తండాల చంద్ర ప్రకాష్ గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం చంద్ర ప్రకాష్ శోభారాణి దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రవి, సుధాకరా చారి,మధుకర్ రెడ్డి ,రాజేశ్వర్,నారాయణ, కుమార్,సంపత్ కుమార్, శంకర్,సంపత్,రవీందర్ , తస్లీమా మహేందర్, ఆంజనేయులు,పిడి రాజు, రవి, మౌనిక, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదికి ముందే చేయూత
# పెన్షన్లు పంపిణీ చేయాలి

- సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల, విశాలభారతి:** ఉగాది కంటే ముందే ఇందిరమ్మ చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్ ముందు చేయూత లబ్ధిదారులైన రెడ్డిపల్లి బిక్షం, పోలగాని లచ్చయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ నెల పూర్తికావస్తున్నా ఇంతవరకు చేయూత పెన్షన్కు సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయలేదని, రాష్ట్రంలో అనేక జిల్లాలకు నిధులు విడుదల అయినప్పటికీ,సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు పెన్షన్లు అందించే వాళ్ళని, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు అంతా కూడా నెల చివరికి వచ్చినప్పటికీ కూడా పెన్షన్లకు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు.కనీసం ఈ ప్రభుత్వ మైనా వారికి న్యాయం చేస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తే,గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




# శ్రీ సిద్ధి గణపతి దేవాలయ భూమి పరిరక్షణకు కృషి

- గణేష్ దేవస్థానం ఈఓ ఎన్. లావణ్య

**పటాన్ చెరు,విశాలభారతి:** రుద్రారం గ్రామం గణేష్ గడ్డలోని స్వయంభుగా వెలసిన శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం భూమిని పరిరక్షిస్తామని గణేష్ దేవస్థానం ఈఓ ఎన్.లావణ్య తెలిపారు. గురువారం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ సమీపంలోని గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవస్థానానికి సంబంధించిన భూమి హద్దులను గ్రామ పెద్దలతో కలిసి ఆలయ ఈఓ లావణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ లావణ్య మాట్లాడుతూ.. ఆలయ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ఉన్న భూమి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు చేపడుతున్నామని అన్నారు. శ్రీ సిద్ధి గణపతి దేవాలయం అభివృద్ధికి భక్తులు, ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల సలహాలు, సూచనలతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాంస వ్యర్థాలకు ఈనెల 29న వేలం



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని చికెన్, ఇతర మాంస వ్యర్థాల సేకరణకు ఈనెల 29న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.20వేల డీడీని కమిషనర్ తుర్కయంజాల్ పురపాలక సంఘం పేరిట చెల్లించి, సంబంధిత పత్రాలను ఇవాళ సాయంత్రంలోపు సమర్పించాలని సూచించారు. కనీస విలువ రూ.5 లక్షలు ఉందన్నారు. నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి, ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు. లేదంటే వేలం రద్దు చేస్తామన్నారు. ఇతర వివరాలకు 9966995842, 9014491650 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# మరీ అంత చీప్ అయ్యిందా..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డే రెండేళ్ల క్రితం వరకు టాలీవుడ్ లో టాప్ ప్లేస్ లో ఉండగా వరుస సినిమాలు నిరాశపరచడంతో అమ్మడికి అవకాశాలు రాలేదు. హారిక హాసిని వారి గుంటూరు కారం సినిమా వచ్చినట్టే వచ్చి మిస్ అయ్యింది. అప్పటి నుంచి టాలీవుడ్ లో పూజా హెగ్డే సినిమా అంటూ రాలేదు. బాలీవుడ్ లో కూడా అమ్మడికి పెద్ద ఆశించిన జోష్ కనిపించట్లేదు. ఐతే ఉన్నంతలో పూజా హెగ్డేకి కోలీవుడ్ లో ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో రెండు క్రేజీ ప్రాజెక్టులు చేస్తుంది. అందులో ఒకటి సూర్య రెట్రో సినిమా కాగా మరొకటి దళపతి విజయ్ జన నాయగన్. రెట్రో సినిమా కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో వస్తుంది. ఈ సినిమా మే 1న రిలీజ్ లాక్ చేశారు. రెట్రో నుంచి ఈమధ్యనే వచ్చిన సాంగ్ తో పూజా హెగ్డే సందడి మొదలైంది. ఐతే కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లో కోలీవుడ్ నుంచి వచ్చిన ఛాన్స్ కాబట్టి పూజా బేబీ రెమ్యునరేషన్ విషయంలో పట్టింపులు లేనట్టుగా ఉందని తెలుస్తుంది. సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో టాప్ ప్లేస్ లో ఉన్న టైం లో మంచి రెమ్యునరేషన్ అందుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం ఆఫర్లు వస్తే చాలు పారితోషికం సంగతి తర్వాత అన్నట్టుగా ఉంటుందట. రెట్రో సినిమాకు మామూలుగా ఆమె తీసుకునే రెమ్యూనరేషన్ కన్నా చాలా తక్కువ తీసుకుందని చెబుతున్నారు. ఐతే రెట్రో సినిమాతో పూజా సౌత్ లో సూపర్ కంబ్యాక్ అవ్వాలని చూస్తుంది. రెట్రోలో పూజా పాత్రకు కూడా మంచి వెయిట్ ఉంటుందని టాక్. అంతకుముందు పూజా అంటే కేవలం గ్లామర్ షో కోసమే అన్న టాక్ ఉండేది కానీ రెట్రో సినిమాలో మాత్రం అమ్మడి క్యారెక్టర్ నెక్స్ట్ లెవెల్ అని టాక్. ఇక ఈ సినిమా తర్వాత విజయ్ జన నాయగన్ లో కూడా పూజా సర్ ప్రైజ్ చేస్తుంది. ఐతే ఆ సినిమా రిలీజ్ కు చాలా టైం ఉంది కాబట్టి ఈలోగానే మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. కోలీవుడ్ సరే కానీ పూజా బేబీకి తెలుగులో మరో ఛాన్స్ ఎప్పుడంటూ ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఒకటి రెండు సినిమాల్లో పూజా హెగ్డే ని తీసుకుంటున్నారన్న డిస్కషనే తప్ప ఏది ఫైనల్ అవ్వట్లేదు.

# ప్రభాస్ పెళ్లి వార్తలపై బిగ్ క్లారిటీ..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ఎప్పుడూ ఏదో ఒక వార్త వైరల్ అవుతుండటం కొత్తేమీ కాదు. ముఖ్యంగా పెళ్లి విషయానికి వస్తే, ఆయన పేరు అనేక సార్లు మీడియాలో హల్‌చల్ చేసింది. 'బాహుబలి' తర్వాత దేశవ్యాప్తంగా అభిమానుల సంఖ్య ఒక రేంజ్ లో పెరిగింది. దీంతో డార్లింగ్ కు సంబంధించిన గాసిప్స్ కూడా హాట్ టాపిక్ గా మారుతున్నాయి. అప్పుడప్పుడూ అనుష్క శెట్టి, కృతి సనన్ లాంటి కథానాయికల పేర్లు వైరల్ అవగా, అతని వ్యక్తిగత జీవితం పైన అనేక రకాల కథనాలు చర్చనీయాంశంగా మారాయి.తాజాగా మరోసారి ప్రభాస్ పెళ్లి వార్తలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈసారి ఆయన పెళ్లి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారి కుమార్తెతో ఫిక్స్ అయ్యిందని వార్తలు వచ్చాయి. అంతేకాకుండా, ఈ పెళ్లిని కృష్ణం రాజు భార్య శ్యామలాదేవి చూసుకుంటున్నారన్న ప్రచారం జోరుగా నడిచింది. కొందరు దీనిపై అభినందనలు తెలియజేస్తే, మరికొందరు షాక్ అయ్యారు. పెళ్లి ముహూర్తాలు కూడా ఫిక్స్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు వైరల్ అయ్యాయి. అయితే వీటన్నింటిపై ప్రభాస్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. "ఈ వార్తలు పూర్తిగా ఫేక్. దయచేసి అలాంటి రూమర్లను నమ్మవద్దు," అంటూ ఆయన అధికార ప్రతినిధి వెల్లడించారు. అంతేకాకుండా, హైదరాబాద్ టీమ్ నుంచీ అదే విషయాన్ని ధ్రువీకరించారు. దీనితో పాటు, కొద్ది రోజుల క్రితం భీమవరం అమ్మాయిని పెళ్లి చేసుకుంటారన్న రూమర్‌ను కూడా కొట్టిపారేశారు. గతంలో అనుష్క శెట్టి, కృతి సనన్ లాంటి కథానాయికలతో సంబంధం ఉందన్న వార్తలపై కూడా ప్రభాస్ స్వయంగా ఖండించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రభాస్ సినిమా షెడ్యూళ్లతో బిజీగా ఉన్నాడు. 'రాజాసాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్', 'సలార్ 2', 'కల్కి 2' వంటి ప్రాజెక్టులు వరుసగా లైన్‌లో ఉన్నాయి. ఒక్కో సినిమా బడ్జెట్ 300 కోట్ల పైనే ఉండడంతో, ఈ ప్రాజెక్టులపై ప్రభాస్ పూర్తిగా ఫోకస్ చేస్తున్నాడు. ఇప్పట్లో ఆయన వ్యక్తిగత జీవితానికి బ్రేక్ ఇచ్చేలా కనపడడం లేదు. ఈ సినిమాల్లోని పాత్రలు, గెటప్స్, కథల డిమాండ్ వల్ల ఏ ఒక్క సినిమాకు సమయం ఇవ్వడమే కాదు, ప్రమోషన్స్ కూడా పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా 'కల్కి 2898 ఏడి' వలన వచ్చిన క్రేజ్‌తో ప్రభాస్ ఏ దశలో ఉన్నాడో అందరికీ అర్థమవుతోంది. అలాంటిది ఈ టైంలో పెళ్లికి సంబంధించిన వార్తలు వైరల్ కావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇక ఈ తరహా రూమర్లతో ప్రభాస్ టీమ్ రిపీట్ గా తలపడాల్సి వస్తోంది. ఇక ప్రభాస్ మాత్రం ఇప్పటివరకు పెళ్లి విషయంలో సరైన క్లారిటీ ఇవ్వలేదు. ఎప్పుడు ఆ ప్రశ్న ఎదురైనా కూడా ఏదో ఒక రీజన్ తో జంప్ అవ్వడం కామన్ గా మారింది. ఇక ఇలాంటి వార్తలపై ఎంత క్లారిటీ ఇచ్చినా కూడా ఆగేలా లేవు. ఇక నిజంగా పెళ్లికి రంగం సిద్ధమైతే.. ప్రభాస్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచిచూడడమే మంచిది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.